క్లుప్తంగా

14న ఉచిత సామూహిక ఉపనయనాలు

చిక్కడపల్లి: అఖిల బ్రాహ్మణ సమాజ అభివృద్ధి సంస్థ (ఏబీసీడీఓ) చిక్కడపల్లి ఆధ్వర్యంలో ఈనెల 14 న ఉచిత సామూహిక ఉపనయనములు నిర్వహిస్తున్నామని డాక్టర్ ఎస్.ఎస్.సుబ్రహ్మణ్యం సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. కీసరలోని అన్నపూర్ణ బ్రాహ్మణ నిత్యన్నదాన సత్రంలో ఆ రోజు ఉదయం నుంచి ఈ కార్యక్రమం జరుగుతుందని ఆయన వివరించారు.

నిత్య జనగణమన స్ఫూర్తిదాయకం



బీఆర్ఎస్ కార్మిక విభాగం అధ్యక్షుడు రాంబాబు యాదవ్

నల్లకుంట: నిత్య జనగణమన కార్యక్రమం స్ఫూర్తి దాయకమైందని బీఆర్ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కె.రాంబాబుయాదవ్ అన్నారు. నిత్య జనగణమన ఆధ్వర్యంలో సోమవారం నల్లకుంట శివానంద్‌నగర్‌లో జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. దీనికి హాజరైన రాంబాబు యాదవ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. చిత్త శుద్ధితో ఏ పనిచేసినా ఆ కార్యక్రమం ప్రజల ఆదరణ పొందుతుందని అదే తరహాలో నిత్య జనగణమన ఉందన్నారు. నిర్వాహకులు మధు, మల్లాది క్రాంతి, వందే ప్రజా శ్రీనివాస్, జూకంటి ప్రశాంత్, న్యాయవాది అరవింద్‌రాజ్, నూతి శ్రీకాంత్, ఉపేంద్రప్రసాద్ దూబే తదితరులున్నారు.

బురద, మట్టి కుప్పలను తొలగించండి !

కవాడిగూడ: కవాడిగూడ డివిజన్ పరిధిలోని పలు బస్తీలలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రోడ్లపై బురద, వర్షపు నీరు నిలిచి స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానిక కార్పొరేటర్ జి.రచనశ్రీ అన్నారు. రోడ్లపై వర్షపు నీరు నిలవడంతో వాహనదారులు స్థానిక ప్రజలు ఇబ్బందులతో పాటు దోమలు వృద్ధి చెందుతుండటం వల్ల ఆందోళన చెందుతున్నారన్నారు. సోమవారం డివిజన్ పరిధిలోని దోమలగూడ మున్సిపల్ క్వార్టర్స్, గగన్‌మహల్, సూరజ్‌నగర్‌లో పేరుకుపోయిన వరద నీరు, బురద మట్టిని ప్రజల ఫిర్యాదుతో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జీహెచ్ఎంసీ అధికారులు తక్షణమే స్పందించి రోడ్లపై పేరుకుపోయిన బురదను తొలగించాలన్నారు. వర్షపు నీరు సాఫీగా వెళ్లే విధంగా డ్రైనేజీ, కచ్చామోరీలలో పేరుకుపోయిన మట్టిని తొలగించాలని సూచించారు. బీజేపీ రాష్ట్ర నాయకులు జి.వెంకటేష్, పరిమళ్‌కుమార్, డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి ఎ.ప్రభాకర్‌గంగపుత్ర, బస్తీ వాసులు, మహిళలు పాల్గొన్నారు.

ఇళ్లలోకి వర్షపు నీరు



స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుంటున్న కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్‌యాదవ్

కాచిగూడ: మౌలానా ఆజాద్‌నగర్ బస్తీలో ఇళ్లలోకి వర్షపు నీరు వచ్చి చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షపు నీరు వెళ్లేందుకు ఏర్పాటు చేసిన కచ్చామోరీలు చెత్తా చెదారంతో నిండిపోయి ఉండటంతో నీరు రోడ్లపై నిలిచి ఇళ్లలోకి వచ్చి చేరిందని స్థానిక ప్రజలు తెలిపారు. సోమవారం కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్ మౌలానా ఆజాద్ నగర్ బస్తీలో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వర్షపు నీరు వెళ్లేందుకు వెంటనే కచ్చామోరీల్లో పూడికతీత పనులను చేపట్టాలని ఆమె అధికారులకు సూచించారు. బీజేపీ నేతలు కన్నె రమేష్ యాదవ్, ఆర్.సంతోష్, బి.భీమ్‌రాజ్, శివశంకర్, ఎస్.రవియాదవ్, సోమరాజు, దీపక్, ఓంప్రకాష్, దినేష్ పాల్గొన్నారు.

విధుల్లో నుంచి తొలగించడం దారుణం

గాంధీ ఆస్పత్రి: కోవిడ్ సమయంలో ప్రాణాలకు తెగించి గాంధీ ఆస్పత్రిలోని కరోనా వార్డుల్లో చికిత్స పొందుతున్న రోగులకు చికిత్స అందించిన పేషెంట్ కేర్ సిబ్బందిని విధుల్లో నుంచి తొలగించడం దారుణమంటూ సోమవారం గాంధీ ఆస్పత్రి ప్రధాన గేటు ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కేసీఆర్, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విధి నిర్వహణలో ఐదుమంది తోటి సిబ్బంది కూడా ప్రాణాలు కోల్పోయారని వెంటనే తొలగించిన 244 మందిని విధుల్లోకి తీసుకోకపోతే తమకు చావేగతి అని దీనికి ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రభుత్వ అధికారులు బాధ్యత తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నందిని, దివ్య, సరిత, సంధ్య, తేజ, విజయ్, కరుణాకర్, వేణు, శంకర్ పాల్గొన్నారు.

ఘనంగా కార్మిక దినోత్సవం

అంబర్‌పేట: రాష్ట్ర ప్రభుత్వం కార్మిక పక్షపాతి అని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. సోమవారం కార్మిక దినోత్సవం సందర్భంగా 6 నెంబర్ చౌరస్తాలో భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన మేడే వేడుకలకు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణలో కార్మిక లోకం ఆత్మగౌరవంతో మెరుగైన జీవన ప్రమాణాలు సాగించేందుకు కృషి చేస్తుందని అభిప్రాయపడ్డారు. కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తన వంతు సాయం చేస్తానన్నారు. నాయకులు పోలే నిరంజన్, పులిజాల గెల్వయ్య, బీఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో..

- అంబర్‌పేట నియోజకవర్గంలో సీపీఐ ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్ వెంకటేష్ పర్యవేక్షణలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఈటి.నర్సింహ ముఖ్య అతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించారు.

కవాడిగూడ: కవాడిగూడ డివిజన్ ఎన్‌టీఆర్ స్టేడియం వద్ద మేడే సంబరాలను బండమైసమ్మ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గూడ్స్ ఆటో యూనియన్ అధ్యక్షులు వై.రమేష్‌గౌడ్, కె.వీరేందర్, దేవేందర్, రమేష్, వెంకటేష్ యూనియన్ నాయకులు మేడే జెండాను ఆవిష్కరించారు.

రైల్వే కూలీలకు కనీస వేతనాలు చెల్లించాలి..

కాచిగూడ: రైల్వే స్టేషన్లలో పనిచేసే రైల్వే కూలీలకు కనీస వేతనాలు చెల్లించాలని శివసేన ఉద్ధవ్ బాలసాహెబ్ ఠాక్రే పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.సుదర్శన్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైల్వే కూలీలు పనిచేస్తేనే వారికి డబ్బులు వస్తాయని పని లేకుంటే ఇంటిల్లిపాది పస్తులుండాల్సిందేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ..

నల్లకుంట: అంతర్జాతీయ కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం నల్లకుంట సిటిజన్స్ అసోసియేషన్ (ఎన్‌సీఏ) ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మికులకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎన్‌సీఏ అధ్యక్షుడు, వాకర్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ గవర్నర్ మోహన్ రావు మాట్లాడారు. ఎన్‌సీఏ సీనియర్ ప్రతినిధి రాజీవ్ కుమార్, పూర్వ సలహాదారు రామకృష్ణారావు, ప్రధాన కార్యదర్శి మోహన్ నాయుడు, కోశాధికారి శ్రీనివాసరావు, నాయకులు అశ్విన్, రితేష్, హర్ష, వీరయ్య,, రమణ, వెంకట స్వామి, కిరణ్, ప్రశాంత్, ఉత్తమ్ తదితరులున్నారు.

ఫీవర్‌లో ఘనంగా మేడే వేడుకలు..

నల్లకుంట: కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పలు కార్మిక సంఘాల నేతలు తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ (టీఎంహెచ్‌ఈయూ) ఆధ్వర్యంలో సోమవారం నల్లకుంట ఫీవర్ ఆస్పత్రిలో మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. టీఎంహెచ్‌ఈయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాలిగామ అశోక్, ఫీవర్ ఆసుపత్రి శాఖ అధ్యక్షురాలు లావణ్యతో కలిసి జెండాను ఆవిష్కరించారు. యూనియన్ కోశాధికారి శ్రీకాంత్, పద్మజ తదితరులున్నారు.

- తెలంగాణ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధ సంస్థ) ఆధ్వర్యంలో ఫీవర్ ఆసుపత్రి ఆవరణలో కార్మికుల దినోత్సవాన్ని నిర్వహించారు. నగర నాయకులు ఆరోగ్యమ్మ, నవరత్నకళ, మహ్మద్ ఖమార్ ఉద్దీన్ కార్మికుల జెండాను ఎగుర వేశారు. యూనియన్ ఫీవర్ ఆసుపత్రి శాఖ నాయకులు సయ్యద్ అలీమ్, జైసింహ, రుద్రమ్మ, సర్వేశ్వర్ రావు, లక్ష్మీబాయి, అక్తర్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం..

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: కార్మికుల సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం చేస్తామని సీపీఐ ముషీరాబాద్ కన్వీనర్ బి.వెంకటస్వామిగౌడ్ అన్నారు. సోమవారం బాగ్‌లింగంపల్లి చౌరస్తాలో మేడేను పురస్కరించుకుని జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కుల హక్కులను కాలరాస్తున్నారని విమర్శించారు. కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం చెందాయన్నారు. సీపీఐ ముషీరాబాద్ కో– కన్వీనర్ జె.సురేందర్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

ముషీరాబాద్: ముషీరాబాద్ నియోజకవర్గంలో మేడే సందర్భంగా కార్మికులు ఘనంగా కార్మిక దినోత్సవాన్ని నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వివిధ ఫ్యాక్టరీలు, ప్రధాన కూడళ్లల్లో, పార్టీ కార్యాలయాల వద్ద ఎర్ర జెండాలను ఎగురవేసి మేడే పోరాట దిన స్ఫూర్తిని గుర్తు చేసుకున్నారు.

రాంనగర్ వార్డు కార్యాలయం వద్ద..

గ్రేటర్ హైదరాబాద్ హిందూ మజ్దూర్ సభ (హెచ్ఎంఎస్) అధ్యక్షుడు ఎండీ అమ్జద్ ఆధ్వర్యంలో రాంనగర్ వార్డు కార్యాలయం ఎదుట జరిగిన మేడే వేడుకల్లో హెచ్ఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెబ్బ రామారావు ముఖ్య అతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించారు. నాయకులు కె.నర్సింగ్‌రావు, నవీన్‌మూర్తి, భిక్షపతి, రమేష్, హరి, సూర్యప్రకాష్ తదితరులున్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో..

ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లో కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించారు. కార్మికులు కోలాటాలు ఆడుతూ.. డప్పులతో పలు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. సీపీఎం నాయకులు సుధాభాస్కర్, శ్రీనివాస్‌రెడ్డి, కుమార్, దశరథ్, వెంకటేష్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో..

- విద్యానగర్‌లోని మార్క్స్ భవన్ ఎదుట మేడే సభ నిర్వహించారు. ఎస్.ఎల్.పద్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ కె.లక్ష్మీనారాయణ, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదిర్శ కె.సూర్యం, జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ప్రవీణ్, ఉపాధ్యాయులు కిరణ్ ఎం.అన్వేష్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.



సీఐటీయూ ఆధ్వర్యంలో ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లో కార్మికుల ర్యాలీ



6వ నెంబర్ చౌరస్తాలో మేడే వేడుకల్లో జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్



రాంనగర్ వార్డు కార్యాలయం ఎదుట జెండాను ఆవిష్కరిస్తున్న రెబ్బ రామారావు



ఎన్టీఆర్ స్టేడియం వద్ద..



సమావేశంలో మాట్లాడుతున్న ఎ.సుదర్శన్



పారిశుద్ధ్య కార్మికులను సన్మానిస్తున్న ఎన్‌సీఏ ప్రతినిధులు



టీఎంహెచ్‌ఈయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాలిగామ అశోక్



బాగ్‌లింగంపల్లి చౌరస్తాలో జెండాను ఆవిష్కరిస్తున్న వెంకటస్వామిగౌడ్ తదితరులు

శ్రమశక్తి అవార్డు గ్రహీత శ్రీనివాస్‌కు సత్కారం



ఐలి శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న తెలంగాణ మున్నూరు కాపుసంఘం సభ్యులు

కాచిగూడ: తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు మహాసభ కార్యవర్గ సభ్యులు, వీఎస్టీ కార్మిక నేత ఐలి శ్రీనివాస్ కార్మికులకు అందించిన సేవలను గుర్తించి మేడే సందర్భంగా సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ఆయనకు శ్రమశక్తి అవార్డును అందజేసింది. ఈ సందర్భంగా కాచిగూడలోని మున్నూరుకాపు మహాసభ కార్యాలయంలో ఆయనను మున్నూరుకాపు మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు మణికొండ వెంకటేశ్వర్‌రావు ఘనంగా సత్కరించి అభినందించారు. మహాసభ ప్రతినిధులు కొండూరు వినోద్ కుమార్, లింగిశెట్టి హనుమంతరావు, బీఆర్ జితేందర్, కైలాస్ అరుణ్‌కుమార్, నేమదాది సత్యేందర్ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన సినీ సంగీత విభావరి



వంశీరామరాజు, గాయకులు సాయిపావనిలు

చిక్కడపల్లి: స్వర తరంగిణి సాంస్కృతిక సేవా సంస్థ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా సినీ సంగీత విభావరి చిక్కడపల్లి త్యాగరాయగానసభలోని కళాలలిత కళావేదికలో సోమవారం సాయంత్రం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా వంశీ సంస్థల అధినేత డాక్టర్ వంశీ రామరాజు, ప్రముఖ సంఖ్యాశాస్త్ర నిపుణులు దైవజ్ఞశర్మ గాయకుడు త్రినాధరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గాయని సాయిపావని సారథ్యంలో స్వర తరంగిణి సంస్థ అనతి కాలంలోనే అద్భుతమైన కార్యక్రమాలు నిర్వహించి గాయని గాయకులను ప్రోత్సహించడం అభినందనీయమని కొనియాడారు. అరుణ, చంద్రజ్యోతి, ఇంద్రాణి, పద్మావతి, హిమబిందు, బైరి శ్రీనివాస్, శ్రీను, శోభన్, రాఘవ, ప్రభాకర్, శ్రీనివాస్, చక్రవర్తి ఆలపించిన సినీగీతాలు ప్రేక్షకులను అలరించాయి.

కార్మిక చట్టాలను అమలు చేయడంలో జీహెచ్ఎంసీ విఫలం



మాట్లాడుతున్న గాలిపెల్లి కృష్ణ

కాచిగూడ: జీహెచ్ఎంసీ పరిధిలో కార్మిక చట్టాలను అమలు చేయడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని తెలంగాణ మున్సిపల్ స్వీపర్స్ అండ్ కమాటీ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు గాలిపెల్లి కృష్ణ ఆరోపించారు. మేడే సందర్భంగా సోమవారం బర్కత్‌పురలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. మేడే సెలవు రోజున కూడా జీహెచ్ఎంసీ స్వీపర్స్‌ను కామాటీలను విధులకు హాజరు కావాలని అధికారులు బలవంతం చేయడం కార్మికుల హక్కులను కాలరాయడమేనన్నారు. మేడే స్ఫూర్తితో హక్కుల సాధనకు కార్మికులు సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ కార్మికులకు కార్మిక చట్టాలకనుగుణంగా వేతనాలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేసి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. యూనియన్ నేతలు ఇందిర, వెంకటేష్, దర్శన్ తదితరులున్నారు.

సనాతన ఐక్యత శోభాయాత్ర

కాచిగూడ: సనాతన సంస్థ సంస్థాపకులు సచ్చిదానంత పరబ్రహ్మ పరాత్పర గురు డాక్టర్ జయంత్ అఠవలే 81వ జన్మదినోత్సవం సందర్భంగా భాగ్యనగర్‌లో నిర్వహించిన సనాతన ఐక్యత శోభాయాత్ర విజయవంతంగా జరిగింది. శోభాయాత్రలో హిందూ రాష్ట్ర నిర్మాణ సంకల్పం, హిందూ సంస్కృతి, హిందూ ఐక్యత కోసం ప్రదర్శన నిర్వహించారు. కాచిగూడలోని శ్యామ్‌బాబా దేవాలయం వద్ద ధ్వజ పూజతో ప్రారంభమైన శోభాయాత్ర బర్కత్‌పుర సర్కిల్, వైఎంసీ సర్కిల్, కాచిగూడ చౌరస్తా, వీరసావర్కర్ విగ్రహం వద్ద ముగిసింది. సనాతన సంస్థ ప్రచారక్ వినూతా శెట్టి, హిందూ జన జాగృతి సమితి రాష్ట్ర కో– ఆర్డినేటర్ చేతన్ గాడి, గో సేవా అధ్యక్షుడు బాలకృష్ణ గురుస్వామి, కమలేష్ మహరాజ్, బజరంగ్ సేనా, హిందూ వాహిని, జై శ్రీరామ్ సేనా, హిందూ సంఘటన్, సనాతన హిందూ సంఘ్, ఏక్తామంచ్ తదితర సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు

వీఎస్‌టీ కార్మికులకు శ్రమశక్తి అవార్డుల ప్రదానం



అవార్డు పొందిన వారిని అభినందిస్తున్న దృశ్యం



మేడే ఉత్సవాల్లో యూనియన్ అధ్యక్షులు వి.శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందజేసే శ్రమశక్తి అవార్డులు వీఎస్‌టీ కంపెనీకి చెందిన ముగ్గురు కార్మికులకు దక్కించుకున్నారు. వీఎస్‌టీ వర్కర్స్ యూనియన్ డిప్యూటీ సెక్రటరీ రవీందర్‌యాదవ్, కోశాధికారి నరేందర్‌గౌడ్, సీనియర్ కార్మికుడు ఐలి శ్రీనివాసులు సోమవారం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి చేతుల మీదుగా శ్రమశక్తి అవార్డులను అందుకున్నారు. వీఎస్‌టీ కంపెనీకి ఉత్తమ మేనేజ్‌మెంట్ అవార్డు దక్కగా.. మేనేజింగ్ డైరెక్టర్ ఆదిత్యగుప్త దుబే అవార్డును కంపెనీ తరపున అందుకున్నారు. వీఎస్‌టీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వి.శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఐలీ ప్రభాకర్‌లు కార్మికులను అభినందించారు.

కార్మికుల సమస్య పరిష్కారానికి కృషి..

- వీఎస్‌టీ కార్మికుల సమస్యల పరిష్కారానికి, వారి సంక్షేమం కోసం ఎంతగానో కృషి చేస్తున్నామని వీఎస్‌టీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు వి.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం వీఎస్‌టీ యూనియన్ కార్యాలయంలో మేడే ఉత్సవాలను నిర్వహించి పలువురు కార్మికులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వీఎస్‌టీ కార్మికుల కోసం నాయిని నర్సింహ్మారెడ్డి ఆధ్వర్యంలో అనేక అగ్రిమెంట్‌లు చేయడం జరిగిందని గుర్తు చేశారు. అలాంటి అగ్రిమెంట్లు మరిన్ని చేస్తామని హామీ ఇచ్చారు.

అలంకార మహోత్సవం



ముషీరాబాద్: ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని శృంగేరి పంచముఖ ఆంజనేయ, వేంకటేశ్వర ఆలయంలోని విగ్రహాలకు స్వర్ణ రజిత ఆభరణాల అలంకార మహోత్సవం జరిగింది. భక్తులు అందజేసిన విరాళాలతో స్వామికి రజత కిరీటంతో పాటు స్వర్ణ తిరునామాలు, ఆంజనేయ స్వామి విగ్రహానికి నిలువు రజిత తొడుగును పూజారులు మంత్రోచ్చరణల మధ్య ఆలయ ధర్మాధికారి కళాజనార్దనమూర్తి స్వామి విగ్రహాలకు అర్పించారు. వాడికేకర్ మహరాజ్, దుర్గ శ్రీనివాస్, రమణమూర్తి, అమూల్య, బండి శ్రీనివాస్, నాగభూషణం, శకుంతల పాల్గొన్నారు.

కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేయొద్దు

ఉస్మానియా యూనివర్సిటీ: రాష్ట్రంలో కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేయకుండా నోటిఫికేషన్ ద్వారా ఖాళీలను భర్తీ చేయాలని ఓయూ విద్యార్థులు ఆందోళన చేపట్టారు. సోమవారం యూనివర్సిటీ లైబ్రరీ ఎదుట నిరుద్యోగ విద్యార్థి జేఏసీ చైర్మన్ భీమ్‌రావునాయక్, ఈశ్వర్‌లాల్, మెడ శ్రీను ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తొమ్మిదేళ్ల తర్వాత కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేయడంతో జేఎల్, డీఎల్ పోస్టుల భర్తీలో నిరుద్యోగులకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టు ఉద్యోగాల క్రమబద్ధీకరణపై పునరాలోచన చేయాలని సీఎం కేసీఆర్‌ను కోరారు.

ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయడం హర్షణీయం

లిబర్టీ: వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేస్తూ సీఎం కేసీఆర్ తొలి సంతకం చేయడాన్ని స్వాగతిస్తున్నామని మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకుడు ఎం.మార్టిన్ తెలిపారు. డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ తెలంగాణ సచివాలయం నూతన భవనం ప్రారంభోత్సవం సందర్భంగా సీఎం కేసీఆర్ తొలి సంతకం చేసి కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జీవితాల్లో వెలుగు నింపారని తెలిపారు. సోమవారం యూనియన్ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అనేక సంవత్సరాలుగా కీలకమైన 44 ప్రభుత్వ శాఖల్లో సేవలు అందిస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్‌కు చెందిన 5545 ఉద్యోగులను సర్వీస్ క్రమబద్ధీకరిస్తూ తొలి సంతకం చేసి ఆదర్శంగా నిలిచారన్నారు.

పార్కుల్లో ఆహ్లాదాన్ని పెంచుతున్నాం

కాచిగూడ: ఖాళీ స్థలాలను పరిరక్షిస్తూ.. ఒక్కోచోట ఒక్కో థీమ్‌తో ఆహ్లాదకరంగా పార్కులను అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తెలిపారు. బీఆర్ఎస్ సీనియర్ నేత సునిల్ బిడ్లాన్ ఆధ్వర్యంలో కుద్బిగూడలో ఏర్పాటు చేయనున్న మినీ పార్కు పనులను సోమవారం ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంబర్‌పేట నియోజకవర్గ పరిధిలో పార్కుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆరోగ్యంపై ప్రజల్లో పెరిగిన అవగాహనను దృష్టిలో ఉంచుకుని నడక, వ్యాయామానికి ప్రతి పార్కులో పెద్దపీట వేస్తున్నట్లు వివరించారు.

- నియోజకవర్గంలో ఇప్పటికే థీమ్ పార్కులతో పాటు అన్ని రకాల క్రీడలకు కావాల్సిన మైదానాలను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.
- ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెత్తను ఎక్కడపడితే అక్కడ రోడ్లపై వేసి పరిసరాలను అపరిశుభ్రంగా మార్చవద్దని ఎమ్మెల్యే ప్రజలను కోరారు.
- అంబర్‌పేట నియోజకవర్గాన్ని స్వచ్ఛ అంబర్‌పేట్‌గా తీర్చిదిద్దేందుకు చేస్తున్న కృషిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు. బీఆర్ఎస్ పార్టీ నేతలు బబ్లూ సింగ్, అంటోని తదితరులు పాల్గొన్నారు.



కుద్బిగూడలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే కాలేరు

తాగునీటి సరఫరాలో లోప్రెషర్‌ను నివారించాలి




తాగునీటి పైపు లీకేజీని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: రాంనగర్ డివిజన్ సంజయ్‌నగర్, బృందావన్‌కాలనీలో కలుషిత నీటి సరఫరా, లోప్రెషర్, డ్రైనేజీ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఎమ్మెల్యే ముఠా గోపాల్ వాటర్ వర్క్స్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఎమ్మెల్యే బాగ్‌లింగపల్లి సంజయ్‌నగర్, బృందావన్ కాలనీ ప్రాంతాల్లో సోమవారం పర్యటించి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. హెరిటేజ్ సమీపంలోని వాటర్ పైప్‌లైన్ లీకేజీతో ప్రెషర్ తక్కువ వస్తున్నట్లు గుర్తించిన ఆయన పరిశీలించారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జలమండలి డీజీఎం మోహన్‌రాజ్, బాగ్‌లింగంపల్లి సెక్షన్ మేనేజర్ జ్యోతిలను ఆదేశించారు. బీఆర్ఎస్ రాంనగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి మన్నె దామోదర్‌రెడ్డి, బబ్లూ, శ్యామ్‌యాదవ్, బస్తీ అధ్యక్షులు తోట విష్ణు, జనార్దన్, సత్యనారాయణ, టీవీ రాజు, వెంకటస్వామి, కల్యాణ్, లక్ష్మీగణపతి దేవస్థానం చైర్మన్ ముచ్చకుర్తి ప్రభాకర్, గోపీ, హరిబాబు తదితరులున్నారు.

'బహుజన మహిళా కలాలు' పుస్తకావిష్కరణ

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: మహిళలు సమిష్టిగా కృషి చేస్తే సాధ్యం కానిదంటూ.. లేదని ప్రొఫెసర్ విజయభారతి అన్నారు. చంటి ప్రసన్న కేంద్రం ఆధ్వర్యంలో బహుజన మహిళా కలాలు పేరిట రూపొందించిన పుస్తకాన్ని సోమవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తాము ఎదిగే కాలంలో మహిళలకు ఎన్నో కట్టుబాట్లు ఉండేవని అలాంటివి ప్రస్తుతం తగ్గాయన్నారు. రచనా రంగంలో మహిళలు రాణించాలంటే ఎన్నో సమస్యలను అధిగమించి ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. ఆచార్య సూర్య ధనంజయ్, విశ్రాంత ఆచార్యులు సక్కుభవ్య, ముస్లిం రచయిత్రీ షహనాజ్ బేగం, జ్యోతిసాయిబాబా, కవయిత్రులు నస్రీన్‌ఖాన్, సలీమా, డాక్టర్ యాకమ్మ తదితరులు పాల్గొన్నారు.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రొఫెసర్ విజయభారతి